## ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయటం లేదని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కోడేరు, జనవరి 22 : ప్లాట్లు కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఓవ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనా పెద్దకొత్తపల్లి మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. బంధువులు కథనం ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన రేకులపాడు నర్సింహ కొన్నేండ్ల కిందట పెద్దకొత్తపల్లి అధికార పార్టీ నాయకుడు దండు నర్సింహతో ప్లాటు కొనుగోలు చేశాడు. తనతో పాటు అతని బంధువులు శివలీల, సూగూరు ప్రవీణ్‌లకు కూడా ప్లాట్లు దండు నర్సింహతో కొనుగోలు చేయించాడు. అయితే ప్లాట్లు కొనుగోలు చేసి ఆరేండ్లు కావస్తున్నా రిజిస్ట్రేషన్ చేయకుండా నర్సింహ సతాయిస్తున్నాడు. ఈ క్రమంలో వారంరోజుల కిందట ప్రాధేయపడగా రిజిస్ట్రేషన్ చేస్తానని ఒప్పుకొని ఈరోజు, రేపు అంటూ కాలయాపన చేస్తూ వచ్చాడన్నారు. తీరా బుధవారం కూడా పంచాయతీ కార్యదర్శి లేడని తనకు యాపట్లలో పంచాయితీ ఉందని కారు ఎక్కి దండు నర్సింహ వెళ్తుండగా రేకులపాడు నర్సింహ కూడా తాను వస్తానని చెప్పడడంతో నీవు ఎక్కడికి వస్తావని వదిలి వెళ్లాడు. దీంతో మనస్తాపానికి గురైన రేకులపాడు నర్సింహ పెద్దకొత్తపల్లిలోని ఓఫర్టిలైజర్ దుకాణంలో పురుగుల మందు కొనుగోలు చేసుకొని దండు నర్సింహ ఇంటి ముందు తాగి అపస్మారక స్థితిలో పడడంతో బంధువులు గమనించి నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం నర్సింహ జిల్లా కేంద్రంలోని దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈవిషయంపై నర్సింహ బంధువులు పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా రేకులపాడు నర్సింహ గత ఐదేండ్లు హైదరాబాద్‌లో భార్య పిల్లలతో మేస్త్రీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు బంధువులు తెలిపారు.

## ఎమ్మెల్యే ఫొటోపై రగడ

గట్టు, జనవరి 22 : గ్రామసభ బ్యానర్‌పై ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఫొటో ఉండడంపై మరో వర్గం నిలదీసిన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకున్నది. వివరాలిలా.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు కోసం గట్టు మండలం పెంచికలపాడులో బుధవారం గ్రామసభ నిర్వహించేందుకు సమాయత్తం అ వుతుండగా.. కాంగ్రెస్‌కు చెందిన మరో వర్గం వారు అడ్డుకొన్నారు. సభలో ఏ ర్పాటు చేసిన బ్యానర్‌లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల ఫొటో ఉండడంపై అభ్యంత రం వ్యక్తమైంది. అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన సరిత వర్గానికి చెందిన కొందరు అధికారులతో ఎమ్మెల్యే ఫొటో ఎందుకు పెట్టారని గొడవ పె ట్టుకున్నారు. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే ఫొటో బ్యానర్‌లో ఉండాల్సిందేనని వారికి తేల్చిచెప్పారు.














